# రైలు ప్రమాదంలో కర్ణాటక యువకుడు మృతి

బషీరాబాద్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి రైలు ప్రమాదంలో కర్ణాటక చెందిన యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. తాండూర్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మృతుడు మహమ్మద్ ఇర్షద్ 14 సంవత్సరాలు తండ్రి సద్దాం హుస్సేన్ కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్ జిల్లా హుగోండి గ్రామానికి చెందినవారు.నవాంధ్గి రైల్వే స్టేషన్ యార్డు వద్ద గుర్తుతెలియని రైలు నుంచి కింద పడటంతో ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు అన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

బుధవారం 8, ఏప్రిల్ 2026 www.prajajyothinews.com పేజీలు :10




# నెహ్రూ నగర్ పార్క్‌ను మోడల్ పార్క్‌గా అభివృద్ధి చేస్తాం

**- అసంపూర్తి నిర్మాణాల తొలగింపు**

**- యువతకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు దిశగా చర్యలు**

బోయిన్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మోండా డివిజన్ పరిధిలో వెస్ట్ మారేడ్‌పల్లి నెహ్రూ నగర్‌లో ఉన్న నెహ్రూ పార్క్‌ను మోడల్ పార్క్‌గా అభివృద్ధి చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. మంగళవారం కాలనీ అసోసియేషన్ సభ్యులు, అధికారులతో కలిసి ఆయన పార్క్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.ఇటీవల పార్క్ అభివృద్ధిపై కాలనీ అసోసియేషన్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేయడంతో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే సందర్శన చేపట్టారు. పార్క్‌లో ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పరిశీలించిన ఆయన, వాటిని తొలగించి ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.“దంగల్ పేరుతో చేపట్టిన నిర్మాణాలు ఉపయోగం లేకుండా ఉండకూడదు. కాలానికి తగ్గట్టు మార్పులు

# వరి ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలి

**- కలెక్టర్ దీపక్ తివారీ**



వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి): జిల్లాలో యాసంగి (రబీ) 2025-26 వరి ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌర సరఫరా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక, శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరల ప్రకారం ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369 చెల్లించనున్నట్లు తెలిపారు. సన్నరకం ధాన్యానికి అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని ఆదేశించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని టెంట్లు, తాగునీరు, విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని సూచించారు. 17 శాతం కంటే తక్కువ తేమ ఉన్న ధాన్యానికే టోకెన్లు ఇచ్చి కొనుగోలు చేయాలని తెలిపారు. అలాగే కేంద్రాల్లో టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, గోనె సంచులు సరిపడా అందుబాటులో ఉంచాలని అన్నారు. దొడ్డు, సన్నరకం ధాన్యం కేంద్రాలను ప్రత్యేకంగా గుర్తించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, రవాణాకు వాహనాలు సిద్ధం చేయాలని సూచించారు. రైతుల ఫిర్యాదుల కోసం హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని, అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే అసలైన సంపద

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా చేవెళ్లలో అవగాహన కార్యక్రమం**



**చేవెళ్ల, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరు చుకుంటేనే ఆరోగ్యవంతమైన సమా జ నిర్మాణం సాధ్యమని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో

# డెస్టినేషన్ త్రిపుర రోడ్‌షోకు విశేష స్పందన

**- రూ.2500 కోట్ల విలువైన ఒప్పందాలు**



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి): త్రిపుర రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించే లక్ష్యంతో త్వరలో నిర్వహించనున్న డెస్టినేషన్

# బిజెపి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తా

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి**

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును కలిసిన తోకల శ్రీనివాస్ రెడ్డి**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని బిజెపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు తోకల శ్రీనివాసరెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులుగా బాధ్యతలు ఇచ్చి నియమించిన సందర్భంగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నెహ్రూ నగర్ పార్క్‌ను మోడల్ పార్క్‌గా అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే శ్రీగణేష్

**- అసంపూర్తి నిర్మాణాల తొలగింపు**
**- యువతకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు దిశగా చర్యలు**



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మోండా డివిజన్ పరిధిలో వెస్ట్ మారేడ్‌పల్లి నెహ్రూ నగర్‌లో ఉన్న నెహ్రూ పార్క్‌ను మోడల్ పార్క్‌గా అభివృద్ధి చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. మంగళవారం కాలనీ అసోసియేషన్ సభ్యులు, అధికారులతో కలిసి ఆయన పార్క్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఇటీవల పార్క్ అభివృద్ధిపై కాలనీ అసోసియేషన్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేయడంతో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే సందర్శన చేపట్టారు. పార్క్‌లో ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పరిశీలించిన ఆయన, వాటిని తొలగించి ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. "దంగల్ పేరుతో చేపట్టిన నిర్మాణాలు ఉపయోగం లేకుండా ఉండకూడదు. కాలానికి తగ్గట్టు మార్పులు చేసి యువతకు అనుకూలంగా క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలి. ఇండోర్ గేమ్స్‌కు ప్రాధాన్యం ఇచ్చి విద్యార్థులు, యువత పోటీలకు సిద్ధం కావడానికి అవకాశం కల్పించాలి. పార్క్‌ను ఆహ్లాదకర వాతావరణంతో రూపొందించాలి" అని ఎమ్మెల్యే సూచించారు. ఈ నిర్ణయంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, గణేష్ టెంపుల్ కమిటీ చైర్మన్ బద్రీనాథ్ యాదవ్, వైష్ణవి యాదవ్, శేఖర్ ముదిరాజ్, నర్సింగరావు, అజయ్ కుమార్, కాలనీ పెద్దలు హన్మంతరావు, సుందర్ రావు, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- నిరు పేదలకు వరంగా మారిన సీఎంఆర్ఎఫ్**
**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తడిసిన ప్రదీప్ రెడ్డి**



**తలకొండపల్లి ఏప్రిల్07 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తడిసిన ప్రదీప్ రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన వంగూరు యోగానంద రెడ్డి తను ఇటివల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది హాస్పిటల్ బిల్స్‌తో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు సమాచారం ఇవ్వడంతో వారు స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరు అయిన రూ. 39వేల రూపాయల చేక్కును స్థానిక సర్పంచ్ మేరిగే భారతమ్మ గోపాల్, ఉప సర్పంచ్ తడిసిన జ్యోతి ప్రదీప్ రెడ్డిలతో పాటు స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారునికి సోమవారం చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తడిసిన ప్రదీప్ రెడ్డి, వార్డు సభ్యులు సప్పిడి గణేష్, టి. చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బి. శ్రీనివాస్ రెడ్డి, నాయకులు టి. శ్రీరాంరెడ్డి, వంగూరు విష్ణు వర్ధన్ రెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# డెస్టినేషన్ త్రిపుర రోడ్‌షోకు విశేష స్పందన

**- రూ.2500 కోట్ల విలువైన ఒప్పందాలు**




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** త్రిపుర రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించే లక్ష్యంతో త్వరలో నిర్వహించనున్న డెస్టినేషన్ త్రిపుర బిజినెస్ మీట్ 2026'కు సన్నాహకంగా బేగంపేటలో ఉన్న వివంతా బై తాజ్ హోటల్‌లో ఇన్వెస్టర్స్ రోడ్‌షో' నిర్వహించారు. త్రిపుర ప్రభుత్వ పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ రోడ్‌షోలో పలు కీలక రంగాల్లో ఉన్న అవకాశాలను ఆ రాష్ట్ర ఉన్నతాధికారులు వివరించారు. అగర్తలాలో మే 14, 15వ తేదీలలో ప్రధాన బిజినెస్ కాన్క్లేవ్ జరగనుంది. ఐటీ, పర్యాటక, తయారీ తదితర రంగాల్లోని అపార అవకాశాలను వివరిస్తూ దక్షిణ భారత పెట్టుబడిదారులను త్రిపుర ఆహ్వానించింది. ఈ సందర్భంగా పలు కీలక సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' (సులభతర వాణిజ్యం) పై ఈ సమావేశం దృష్టి సారించింది. ఈ రోడ్‌షోలో రూ. 2500 కోట్లకు పైగా విలువైన 50 అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఈ సందర్భంగా త్రిపుర ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి కిరణ్ గిత్తె మాట్లాడుతూ.... విధానపరమైన సంస్కరణలు, ప్రక్రియల సరళీకరణ, నిర్ణీత కాలపరిమితిలో అనుమతుల ద్వారా ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందన్నారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, మెరుగైన రవాణా సౌకర్యాలు, ప్రభుత్వ యంత్రాంగంతో త్రిపురలో సంప్రదాయ, అభివృద్ధి చెందుతున్న రంగాలలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. రాష్ట్రంతో దీర్ఘకాలిక భాగస్వామ్య అవకాశాలను అన్వేషించాలని పరిశ్రమల ప్రతినిధులను కోరారు. రంగాల వారీగా సమగ్రమైన సమాచారాన్ని అందిస్తూ, త్రిపుర ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ దీపక్ కుమార్ కీలక రంగాలలోని పెట్టుబడి అవకాశాలను వివరించారు. ఇందులో ఐటీ, డిజిటల్ సేవలు, విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, ఫార్మాస్యూటికల్స్, పర్యాటకం, హాస్పిటాలిటీ, వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, రబ్బరు, వెదురు, పునరుత్పాదక ఇంధనం, రియల్ ఎస్టేట్, చేనేత, హస్తకళలు, తయారీ, అనుబంధ పరిశ్రమలు వంటి రంగాలు ఉన్నాయి.




# ఈనెల 3న బీటెక్ విద్యార్థిని భవనం పై నుండి కింద పడిన ఘటన అత్యంత బాధాకరం

**- ఘటనకు పూర్తి బాధ్యత కళాశాల యాజమాన్యమే వహించాలి**
**- బాధిత కుటుంబానికి తక్షణమే ఆర్థిక సహాయం అందించాలి...ఎంఆర్‌పిఎస్ నాయకులు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** సూర్యాపేట జిల్లా, కోదాడ అనంతగిరి రోడ్డులో ఉన్న కిడ్స్ కాలేజ్‌ను ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్ నాయకులు సందర్శించి, అక్కడ జరిగిన ఘోర నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 3వ తేదీన బీటెక్ విద్యార్థిని భవనం పై అంతస్తు నుంచి కిందపడిన ఘటన అత్యంత బాధాకరమైనదే, కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ ఘటనపై ప్రిన్సిపాల్‌ను నేరుగా నిలదీసి, పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న విద్యార్థులను ప్రశ్నించి వాస్తవ పరిస్థితులను బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత కళాశాల యాజమాన్యమే వహించాల్సి ఉంటుందని ఎంఆర్‌పిఎస్ నాయకులు స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి తక్షణమే రూ. 40 లక్షల ఆర్థిక సహాయం అందించకపోతే తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని గట్టి హెచ్చరిక జారీ చేశారు. కళాశాలలో ఆడ విద్యార్థుల భద్రత పూర్తిగా విఫలమైందని పేర్కొంటూ, వెంటనే కఠిన భద్రతా చర్యలు అమలు చేయాలని, గదుల వద్ద సేఫ్టీ గ్రిల్లులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బాధితురాలికి అత్యుత్తమ వైద్య చికిత్స అందించడానికి యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం మేల్కొని తక్షణ చర్యలు తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఉద్యమాలు, ఆందోళనలు, కాలేజీ ముట్టడులు చేపట్టడం తప్పదని ఎంఆర్‌పిఎస్ తీవ్రంగా హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్మిక శాఖ అధ్యక్షులు చింతాబాబు మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి విజయభాస్కర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ, రాష్ట్ర నాయకులు మేళ్లచెరువు కృష్ణ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు పి. డమర్తి బాబురావు మాదిగ, టౌన్ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, ఎలమర్తి బన్నీ, కందుల జగదీష్, బచ్చలకూరి విజయ్, జిల్లపల్లి త్రివేలు తదితర ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వన్ హెల్త్ విధానాన్ని ప్రోత్సహించాలి

**- వైద్య నిపుణుల సూచన**
**- మెడిసిటిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు**



**మేడ్చల్, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):** ఆరోగ్యం కోసం అందరు సైన్స్‌కు తోడుగా వైద్య రంగంలో మానవ, జంతు, పర్యావరణ ఆరోగ్య పరిరక్షణకు "వన్ హెల్త్" విధానాన్ని ప్రోత్సహించాలని వైద్య నిపుణులు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్లంపేట్ పురపాలక పరిధి ఘనపూర్లోని మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్లో పలు కార్యక్రమాలను సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా రంగోళి, క్విజ్, డిజిటల్ పోస్టర్ల తయారీలో పోటీలు నిర్వహించారు. వీటితో పాటూ మిమ్స్ ఆవరణలోని ఆడిటోరియంలో నేటి ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యొక్క థీమ్ అయిన "ఆరోగ్యం కోసం అందరం – సైన్స్‌కు తోడుగా" అనే అంశంపై విద్యార్థులు ప్రత్యేక ఉపన్యాసాలను ప్రదర్శించారు. ఈ ఉపన్యాసాలలో ప్రధానంగా కళాశాలకు చెందిన డా. అంకుష్ పవార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, కమ్యూనిటీ మెడిసన్ వారు వైద్య రంగంలో శాస్త్రీయ ఆధారాలు, పరిశోధనలు, అంతర్జాతీయ సహకారం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందని, మానవ, జంతు అలాగే పర్యావరణ ఆరోగ్య పరిరక్షణకు "వన్ హెల్త్" విధానాన్ని ప్రోత్సహించడంపై చర్చించి పరిష్కార మార్గాలను సూచించారు. ప్రస్తుతం విస్తృతంగా అందుబాటులో ఉన్న డిజిటల్ మీడియా ద్వారా ఆరోగ్య సంబంధిత అంశాలను ఎలా విస్తృతంగా ప్రచారం చేయవచ్చనే అంశంపై కూడా డా. హేమలత, అసిస్టెంట్ ప్రొఫెసర్, కమ్యూనిటి మెడిసన్ వారు ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో డా. దేవేంద్ర సింగ్ నేగి ప్రిన్సిపల్, డా. శైలేంద్ర, వైస్ ప్రిన్సిపల్, డా. కల్పన, ప్రొఫెసర్, విభాగాధిపతి, గైనకాలజీ విభాగం, డా. లియోవాజ్, ప్రొఫెసర్ విభాగాధిపతి, కమ్యూనిటి మెడిసన్, డా. ఈనాక్షి, ప్రొఫెసర్, కమ్యూనిటి మెడిసిన్, డా. పవన్ కుమార్ శర్మ, ప్రొఫెసర్, కమ్యూనిటి మెడిసన్, డా. అంకుష్ పవార్, డా. హేమలత, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, కమ్యూనిటీ మెడిసిన్ , పలువురు వైద్య విద్యార్థులు, నర్సింగ్, పారా మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## పెద్ద షాపూర్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- 32 సంవత్సరాలు తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు
- చిన్ననాటి స్నేహితులు గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు
- ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానం



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 1993–94 సంవత్సరంలో ఏడవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 32 ఏళ్ల తర్వాత ఆదివారం పెద్ద షాపూర్ గ్రామంలో కలుసుకొని ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఇప్పుడు విద్యార్థుల సమ్మేళనంలో అప్పుడు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేశారు. అనంతరం అప్పటి చిన్ననాటి స్నేహితులు గుర్తు చేసుకుంటూ కోకో, అంతాక్షరి లాంటి ఆటలు ఆడుకుంటూ సరదాగా గడిపారు. 32 ఏళ్ల అనంతరం ఒకే చోట కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడంలో ముందుండి నిర్వహించిన అందరికీ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకొని ఇలాంటి సమ్మేళనాలు మరెన్నో నిర్వహించుకోవాలని అందరూ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, అర్జున్, సులోచన, నాగలక్ష్మి, మురళి తో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా ముందుంటా

### ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** ఫతేనగర్ డివిజన్ పరిధిలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎల్లవేళలా ముందుంటారని మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ న్యూ గౌతమ్ నగర్ లో డ్రైనేజీ మ్యాన్ హోల్ బ్లాక్ అయిందని, అలాగే కుంగిపోయిందని స్థానికులు వాట్సప్ ద్వారా సతీష్ గౌడ్ దృష్టికి మంగళవారం తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన జలమండలి మేనేజర్ హిందుజా తో కలిసి అయ్యా వీధులలో పర్యటించి సంబంధిత కాంట్రాక్టర్ స్వామికి సమస్యను వివరించి వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. అవసరమైన చోటు నూతన పైపులైన్లను వేసి ఈ సమస్యను వెంటనే కొలిక్కి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, శశి, సాయినాథ్ గౌడ్, సురేందర్ నాయుడు, అబ్దుల్, మాలిక్, రహిమ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల సిపిఐ పార్టీకి చేయూతనందించండి

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పిలుపు



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)** సమాజంలో నెలకొన్న సమస్యలపై నిరంతరం ప్రజా పోరాటాలు కొనసాగించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ ) పోరాటాలకు ప్రోత్సాహాన్ని అందిస్తూ తమ వంతు చేయూతనందించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని జె ఎన్ ఎన్ యు ఆర్ ఎం శాఖ ఆధ్వర్యంలో పోరాటాల పార్టీకి చేయూతనందించండి కార్యక్రమంలో భాగంగా విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి సిపిఐ పార్టీలతో కలసి విరాళాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోరాటాల పార్టీకి ప్రజల అండ, బూర్జువ పార్టీలకు ధనవంతులు అండ

- సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ నారాయణ
- శంషాబాద్ లో నిర్వహించిన ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ నారాయణ, జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)** పోరాటాల పార్టీకి ప్రజలు అండగా ఉన్నారు, మోసాలు చేసే బూర్జువా పార్టీలకు ధనవంతులు అండగా ఉంటారని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ నారాయణ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో నిర్వహించిన ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్–బెంగళూరు హైవే పైన ఉన్న హోటల్ షాపులలో సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ నారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ప్రజలను కలిసి పార్టీ కరపత్రాలను పంచుతూ ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ఈ దేశంలో బూర్చివ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ తెలుగు రాష్ట్రాలలో ఉన్న తెలుగుదేశం టిఆర్ఎస్ పార్టీలకు ధనవంతులు విరాళాలు ఇచ్చి వారికి సంబంధించిన నిర్ణయాలను అసెంబ్లీ పార్లమెంటులలో రూపొందించుకుంటారు. పోరాడే కమ్యూనిస్టు పార్టీ ప్రజలతో విరాళాలు సేకరించి ఆ ప్రజల సమస్యలపై పోరాటం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. భారత నేలపై సిపిఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు అవుతుందని అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన కార్మిక వర్గం పక్షాన నికార్సుగా నిలబడి పోరాడే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పై చేస్తున్న యుద్ధం వల్ల పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ సమస్యలు ఏర్పడతాయని దానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని చెప్పడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. విశ్వ గురువు అని చెప్పుకునే నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏమి చెపితే వినే పరిస్థితి ఏర్పడిందని గతంలో ఏ ప్రధాని కూడా అమెరికాకు దాసోహం కాలేదు ట్రంప్ కు భయపడి లొంగిపోయిన నరేంద్ర మోడీ దేశ పరువు తీశాడని ఆయన విమర్శించారు. భవిష్యత్తులో కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న విధానాల పైన తెలుగు రాష్ట్రాలలో ఇక్కడి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల పైన పెద్ద ఎత్తున కమ్యూనిస్టులు ఉద్యమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ సమితి సభ్యుడు జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, ఏఐటియుసి మండల కార్యదర్శి రాజు, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు మతిభ్రమించి మాట్లాడుతున్నారు

గడ్డి అన్నారం మార్కెట్ అర్ధరాత్రి కోహెడకు తరలించింది ఎవరు పండ్ల వ్యాపారులను మార్కెట్ నుండి తన్ని తరిమేసిన చరిత్ర మీది బిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డ గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకా



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)** రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాటల తీరు చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఎద్దేవ చేశారు. మంగళవారం తొర్రూర్ లోని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కు 2012 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భవిష్యత్తులో జనాభా పెరిగితే ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని ఆలోచించి కోహెడ లోని సర్వేనెంబర్ 507/2,548 లో మార్కెట్ కు స్థలం కేటాయించడం జరిగిందని, 2017 సంవత్సరంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పేరిట రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అలియాస్ అబద్దాలరావు, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కోహెడలో మార్కెట్ కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి నిరసన కార్యక్రమం చేపట్టి అవాకులు చివాకులు పేలారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జీర్ణించుకోలేని హరీష్ రావు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకున్నారని, తెలంగాణ ఇచ్చింది తల్లి సోనియా అని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే టిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తామని మాట ఇచ్చి తప్పిన చరిత్ర మీది కాదా అని ప్రశ్నించారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ ను 2020 సంవత్సరంలో కోవిడ్ ను దృష్టిలో ఉంచుకొని సుధీర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి లు మాజీ మంత్రి హరీష్ రావు చొరవతో రాత్రికి రాత్రి మార్కెట్ ను కోహెడకు తరలించింది మీరు కాదా అంటూ ప్రశ్నించారు. పండ్ల వ్యాపారులను, రోడ్లపై బ్రతుకుతెరువు కోసం వ్యాపారం చేసుకునే వాళ్లను ఏ జీవో ప్రకారం తన్ని తరిమేశారన్నారు. అక్కడ సుమారు 4 కోట్ల 90 లక్షల రూపాయల వ్యయంతో పెళ్లిళ్లలో వేసే చలువ పందిర్ల మాదిరిగా వేయడంతో గాలి దుమారానికి మొత్తం కొట్టుకుపోయాయని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తుంటే ఓర్వలేని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్ళు లేని కబోది లాగా చూస్తున్నారని మండిపడ్డారు. నిరసన కార్యక్రమంలో వ్యాపారులు ఉండాలి లేదా కనీసం పండ్లు అమ్ముకునే రైతులు అయినా ఉండాలని, కానీ అక్కడ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం భూ కబ్జాదారులు ఉన్నారని, మా వ్యాపారులు తలుచుకుంటే 2020లో సృష్టించిన బీభత్సాన్ని సృష్టించగలమని కానీ ఓపికతో ఉన్న మా సహనాన్ని పరీక్షించవద్దన్నారు. అనంతరం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్. భాస్కర్ చారి మాట్లాడుతూ నాడు మార్కెట్ నుండి పోలీసు దెబ్బలతో వ్యాపారులను తరిమి కొడితే వారు ఏడ్చుకుంటూ ఉంటే మా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వారికి అండగా ఉండి భోజనాలు ఏర్పాటు చేసి వసతి కల్పించారన్నారు. ప్రభుత్వం ముందుచూపుతో ఆలోచించే ఔటర్ రింగ్ రోడ్డు ప్రక్కన ఉంటే బాగుంటుందని స్థలం ఇవ్వడం జరిగిందన్నారు. నాడు మీరు చేయలేని పని నేడు మా ప్రభుత్వం చేస్తుందని మీకు కళ్ళ మంట అని ప్రశ్నించారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మిస్తే దానిపై కూడా మంచిరెడ్డి కిషన్ రెడ్డి అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. స్థలం కబ్జాకు గురి కావద్దని 12 ఎకరాల విస్తీర్ణంలో బ్రహ్మాండమైన ఆలయాన్ని నిర్మిస్తే మీకు ఉలుకెందుకన్నారు. గతంలోనూ ప్రతి గ్రామంలో దేవాలయాలను అభివృద్ధి చేసిన ఘనత మల్ రెడ్డి రంగారెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పన్యాల జయపాల్ రెడ్డి, మేకం లక్ష్మి, గణేష్ నాయక్, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నవ రాజ్, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం తో పాటుగా పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

## నిరుపేదల నివసిస్తున్న బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనకి వినతి పత్రం అందించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో నిరుపేదలు నివసిస్తున్న పలు బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల విషయమై మంగళవారం సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన నీ ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. నిరుపేదలను నివసిస్తున్న బస్తీలతోపాటు మధ్యతరగతి ప్రజల ఆవాసాల్లోను కొన్ని ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థలు సరిగాలేవని ఆయా ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేయాలని కమిషనర్ ను కోరారు. వీటితోపాటు బస్తిలో ఉన్న ఖాళీ స్థలాల్లో కమ్యూనిటీ హాల్స్ ను నిర్మించి స్థానిక ప్రజలకు, మహిళా సంఘాలకు అందజేయాలని సూచించారు. గతంలో ప్రారంభమై కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని ప్రారంభం కావాల్సి ఉన్న పనులను ప్రారంభించాలని రమేష్ సృజన కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాలి బాలాజీ, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.



# అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలి

**- కాపాడిన భూమిలో ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి**

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్**

**- ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ శంషాబాద్ తహసిల్దార్ కు - వినతి పత్రం అందిస్తున్న బిఆర్ఎస్ నాయకులు**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి )** అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీ వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని అక్రమార్కుల నుండి కాపాడాలని, కాపాడిన భూమిలో ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ కు వినతిపత్రం అందించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ మండల పరిధిలోని సర్వే నెం. 626/2లో ఫారెస్ట్‌కు సంబంధించిన మొత్తం 177 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఇందులో ఫారెస్ట్ అధికారులు గతంలో 167 ఎకరాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయగా, మిగతా 10 ఎకరాల భూమిని పశువుల మేత కోసం ఖాళీగా వదిలి ప్రభుత్వానికి అప్పగించినట్లు తెలియజేశారు. అయితే ఈ 10 ఎకరాల ప్రభుత్వ గైరాన్ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి ప్లాట్లుగా విభజించి విక్రయాలు జరుపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి అని, వాటిని కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేస్తూ, వెంటనే అక్రమ ఆక్రమణలను అడ్డుకుని భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఈ భూమిని శంషాబాద్ ప్రాంతంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులకు ప్రభుత్వం ద్వారా కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు మంచర్ల శ్రీనివాస్, దేవరంపల్లి బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు చిన్నగండు రాజేందర్, కోణమొల్ల శ్రీనివాస్, సలివేంద్రి వెంకట్ రెడ్డి, బైరమోని మల్లేష్ ముదిరాజ్, మురళి గౌడ్, గుంటి చరణ్, రాచమల్ల రమేష్, పరందములు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నరును కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**తలకొండపల్లి ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో రాష్ట్రగవర్నరు శివ ప్రతాప్ శుక్లాని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆహార భద్రత, ప్రజలకు నాణ్యమైన ఆహార సరఫరా, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పీడీఎస్) అమలు వంటి కీలక అంశాలపై చర్చినట్లు గోలి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సరైన సమయంలో ధాన్యం మరియు ఇతర అవసరమైన వస్తువులు అందేలా తీసుకుంటున్న చర్యలను చైర్మన్ గవర్నర్‌కు వివరించారు. అలాగే రేషన్ దుకాణాల నిర్వహణలో పారదర్శకత, అవినీతి నివారణ, డిజిటల్ సాంకేతికత వినియోగం ద్వారా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చే అంశాలపై కూడా చర్చించినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కమిషన్ చేపడుతున్న చర్యలను గవర్నరుకు వివరించారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆహార భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలనే దిశగా అధికారులు కృషి చేయాలని సూచిస్తూ, కమిషన్ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు ఆనంద్, భారతి తదితరులు పాల్గొన్నారు..

# సిఆర్ ఫౌండేషన్ లో సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా వృద్ధులు, మహిళలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ ఐటీ నిపుణులు సూచించారు. కొండాపూర్‌లోని చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ (సిఆర్ ఫౌండేషన్) వేదికగా మంగళవారం సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. నగరంలోని ప్రముఖ ఐటీ కంపెనీల్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న రితికా వేద, రిషిత ఏనుగుల, స్నేహ మేరువ, భాగ్యశ్రీ బిల్లు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సదస్సులోని ముఖ్యాంశాలు సైబర్ మోసాల రకాలు... వృద్ధులను, మహిళలను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు చేసే వివిధ రకాల మోసాలను (ఫిషింగ్, ఓటీపీ ఫ్రాడ్స్, ఫేక్ కాల్స్) వివరించారు. ముందస్తు జాగ్రత్తలు గుర్తుతెలియని లింక్‌లను క్లిక్ చేయకపోవడం, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకపోవడం వంటి కీలక జాగ్రత్తలను సూచించారు. బాధితులు ఏం చేయాలి? ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే తీసుకోవాల్సిన చర్యలు, ఫిర్యాదు చేసే విధానంపై అవగాహన కల్పించారు. దాదాపు గంటన్నర పాటు సాగిన ఈ సెషన్‌లో క్లిష్టమైన విషయాలను సైతం సామాన్యులకు అర్థమయ్యేలా, ఆసక్తికరమైన ఉదాహరణలతో వివరించారు. ప్రశంసల జల్లు సుమారు 140 మంది వృద్ధులకు ఆశ్రయం కల్పించడమే కాకుండా, పేద మహిళలకు నైపుణ్యాభివృద్ధి కోర్సులను అందిస్తున్న సీఆర్ ఫౌండేషన్ సామాజిక సేవలను వక్తలు కొనియాడారు. తమ బిజీ షెడ్యూల్ మధ్య కూడా సామాజిక బాధ్యతతో ఈ అవగాహన సదస్సును నిర్వహించిన యువ ఇంజనీర్లను ఫౌండేషన్ సభ్యులు, ఆశ్రమవాసులు ప్రత్యేకంగా అభినందించారు. వృద్ధాశ్రమ డైరెక్టర్ వి. చెన్నకేశవరావు స్వాగతం పలికారు. సి ఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కంభంపాటి అజయ్ కుమార్ వందన సమర్పణ చేశారు. ఈకార్యక్రమం లో పాలి క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కే. రజిని, మహిళా సంక్షేమ కేంద్ర డైరెక్టర్ జ్యోస్యబట్ల కల్పన, సభ్యురాలు వయ్యకంటి లలిత, కమిటీ సభ్యులు చెన్నమనేని వెంకటేశ్వరరావు, ఎన్ రాజేందర్ రావు, హోం మేనేజర్ శ్రీనివాస్, ఆశ్రమ వాసులు, మహిళాసంక్షేమ కేంద్రంవిద్యార్థినులు, పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తా

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి**

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావును కలిసిన తోకల శ్రీనివాస్ రెడ్డి**




**రాజేంద్రనగర్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాసరెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులుగా బాధ్యతలు ఇచ్చి నియమించిన సందర్భంగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ తమ నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతను నాకు అప్పగించినందుకు రామచందర్ రావుకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీని బూత్ స్థాయి నుంచి సంస్థగతంగా పార్టీని అన్ని విధాలుగా బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. 2028 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారమే లక్ష్యంగా సమష్టిగా అందరూ కలిసి కట్టుగా అహర్నిశలు కృషి చేయాలని సందర్భంగా తెలియజేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలకు వివరించి పేద కుటుంబాలకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేయాలని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**

**--బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి**

**-రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయి తమ 100 మంది అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఉన్న ఆవేదన, అసంతృప్తి, ఈ చేరికల రూపంలో బయటపడుతుందనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు పూర్తిగా విఫలమైందని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి ఒక్కటే తెలంగాణకు నిజమైన దిశను చూపిందని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలలో ప్రజలకు చూపించింది కేవలం నిరాశ మాత్రమే, హైడ్రా పేరుతో బుల్డోజర్లు నడిపి సామాన్య ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసి అభివృద్ధి పేరుతో ప్రజలను భయపెట్టి వాళ్ళ ఇళ్లను కూల్చే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, పాండు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగాని రవికుమార్, నాయకులు శ్యాముల్, చంద్రశేఖర్, శాంతి కుమార్, కీర్తి కాంత్, రాజ్ కుమార్, మహేష్, రాజేష్, కార్తీక్, నవీన్, డింపు, సన్నీ, యాదగిరి, నాగరాజు, పకృదిన్, మురళి, చంద్రశేఖర్, సంతోష్, అప్రోచ్, ఇస్మాయిల్, మాలిక్ హబీబ్, హయత్, జస్సీమ్, జిలాని, ఇబ్రహీం, మహమ్మద్, హమీద్, మహమ్మద్ గులాం రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా జరిపారు

**ఉప్పల్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌషల్యా రాణి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆఫీసర్ శ్యాంసుందర్ కలిసి హాస్పిటల్ దగ్గర కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సౌషీల్య రాణి మాట్లాడుతూ ఆరోగ్యం కోసం కలిసి నిలబడదాం శాస్త్ర విజ్ఞానానికి అండగా నిలుద్దాం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యు హెచ్ ఓ ) ఆధ్వర్యంలో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ ఏడాది థీమ్, రుజువు–ఆధారిత నిర్ణయాలు ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోవడంలో శాస్త్రీయ సహకారం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. "వన్ హెల్త్" (వన్ హెల్త్ ) విధానంపై దృష్టి కేంద్రీకరిస్తూ మనుషులు జంతువులు, పర్యావరణ ఆరోగ్యం పరస్పరం ముడిపడి ఉన్నాయని ఈ థీమ్ తెలియజేస్తుంది. దీని ముఖ్య ఉద్దేశ్యం తప్పుడు సమాచారాన్ని (మీసిన్ఫర్మేషన్ ) అడ్డుకుని, శాస్త్రీయ విజ్ఞానంతో ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు



# ఆరోగ్యమే అసలైన సంపద

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా చేవెళ్లలో అవగాహన కార్యక్రమం**



**చేవెళ్ల, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి):** ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరుచుకుంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరోగ్యం మనిషి జీవితంలో అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న నిర్వహించే ఈ దినోత్సవం ఆరోగ్యంపై అవగాహన పెంపుకు దోహదపడుతుందని తెలిపారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే మాటలోని సారాంశాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించారు. వేగవంతమైన జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలు పెరుగుతున్నాయని, శారీరకంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా సమానంగా ముఖ్యమని అన్నారు. రోజువారీ జీవితంలో వ్యాయామం, సంతులిత ఆహారం, సరైన నిద్ర, సానుకూల ఆలోచనలు అలవరుచుకోవడం అవసరమని చెప్పారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను విస్తరింపజేస్తోందని తెలిపారు. ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. "మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది" అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, వైద్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం..వ్యాసరచన పోటీలు నిర్వహణ



**చేవెళ్ల ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):** ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్లలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని చైతన్య డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ప్రతిభ చాటారు. తెలంగాణ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు యెడవల్లి వెంకట్ స్వామి, నేషనల్ లీగల్ సెల్ కన్వీనర్ అక్బర్, రాష్ట్ర కార్యదర్శి దేవలపల్లి కర్ణాకర్ గౌడ్, సుమన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ చేవెళ్ల మండల కమిటీ సభ్యుడు ఎండి సమీరుద్దీన్ మాట్లాడుతూ... ఎన్ఎస్‌యూఐ భారత జాతీయ కాంగ్రెస్‌కు చెందిన విద్యార్థి విభాగమని తెలిపారు. 1971 ఏప్రిల్ 9న స్థాపించబడిన ఈ సంస్థ దేశవ్యాప్తంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తోందన్నారు. కళాశాలల్లో ప్రజాస్వామ్య, లౌకిక విలువలను పెంపొందించడంలో ఎన్ఎస్‌యూఐ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ మండల కమిటీ సభ్యులు ఇర్ఫాన్, రాఫాథ్, సుదర్కర్, సాయి తదితరులు పాల్గొన్నారు

## మాక్ యుఎన్ఓలో చేవెళ్ల విద్యార్థిని ప్రతిభ



**చేవెళ్ల ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):** మాక్ ఐక్యరాజ్యసమితి సమావేశంలో చేవెళ్ల మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. రంగారెడ్డి జిల్లాస్థాయి సోషల్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని హయత్‌నగర్ మండల పరిషత్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల మోడల్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు పాల్గొనగా, 8వ తరగతి విద్యార్థిని శేషిరేఖ తన ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు గైడ్ టీచర్ షహీనా బేగం, ఉపాధ్యాయిని అర్జానా బేగం తెలిపారు. థాయిలాండ్ ప్రతినిధిగా వ్యవహరించిన శేషిరేఖ తన ప్రసంగంతో ఆకట్టుకుందని, అద్భుతంగా ప్రదర్శన ఇచ్చిందని పాఠశాల ప్రిన్సిపాల్ వినోద్‌కుమార్ ప్రశంసించారు.

# ఉప్పల్ ముదిరాజ్ సంఘ భవనానికి మహర్దశ

**-రూ.62లక్షల నిధులతో అభివృద్ధి పనులను పర్యవేక్షించిన పరమేశ్వర్‌రెడ్డి, రజితా పరమేశ్వర్‌రెడ్డి**

**ఉప్పల్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** ఉప్పల్‌లోని ముదిరాజ్ సంఘం భవనానికి మంచిరోజులు వచ్చాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్ట ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సంఘ భవనం కోసం రూ. 62 లక్షల నిధులను మంజూరు చేయించినట్టుగా చెప్పారు. పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డితో కలిసి ముదిరాజ్ భవన్‌కు సంబంధించిన అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడారు కాలనీలలో కమ్యూనిటీహాళ్లను, కుల సంఘాల భవనాలను పూర్తి స్థాయిలో నిర్మాణాలను చేయిస్తున్నట్టుగా చెప్పారు. ఇదే కాకుండా గతంలో మిగిలిన పెండింగ్ పనులను సైతం పూర్తి చేయిస్తున్నట్టుగా తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులను తెప్పించి ఉప్పల్ ముదిరాజ్ సంఘ భవనాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేలా చూస్తామన్నారుసీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో రూ.కోట్ల నిధులను తెచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి పాల్పడు తున్నట్టుగా తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అన్ని రకాల పనులను చేపడుతూ ఉప్పల్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్టుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్



బోరంపేట రమేష్ మహంకాళి కృష్ణ ఈగ లక్ష్మణ్ ఈగ ఈశ్వరయ్య పిట్టల సాయిలు గంగాదేవి కరుణాకర్ ఈగ బాబు మంద శేఖర్ బోరంపేట రాము తలారి వినయ్ కావలి రాము రంగుల శేఖర్,అరటికాయల మల్లేష్,కంచె మీది రవీందర్ ముదిరాజ్ కశీచె మీది శివయ్య కోకొండ జగన్,రాపాక నర్సింగ్ ఈగ మురళి కాయల శీను మహంకాళి వేణు మహంకాళి రాజు,కావలి హరి,ఈగ రాజేష్ బోరంపేట రవి,తలారి జహంగీర్ కస్తూరి లక్ష్మణ్,దాడి నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన హబ్సీగూడ కాంగ్రెస్ నాయకులు

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్**



**ఉప్పల్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** సీఆర్ఎంపీ కింద హబ్సీగూడకు రూ. 21 కోట్ల 60 లక్షలు కేటాయింపు ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు సీఆర్ఎంపీ కార్యక్రమంలో భాగంగా హబ్సీగూడ డివిజన్ రోడ్ల మరమ్మతులు నూతన రోడ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం రూ. 21 కోట్ల 60 లక్షల రూపాయలు (హబ్సీగూడ క్రాస్ రోడ్ నుండి ఉప్పల్ క్రాస్ రోడ్ వరకు రూ. 12 కోట్లు, ఉప్పల్ క్రికెట్ స్టేడియం అంతర్గత రహదారి కొరకు రూ. 2 కోట్ల 10 లక్షలు, ఎన్జీఆర్ఐ మెట్రో స్టేషన్ నుండి మధుర రెస్టారెంట్ వరకు రూ. 3 కోట్ల 20 లక్షలు, ఏక్ మినార్ మసీదు నుండి రామంతాపూర్ రోడ్ వరకు రూ. 2 కోట్ల 60 లక్షలు, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నుండి సాయి బాబా టెంపుల్ వరకు రూ. 1 కోటి 70 లక్షలు) కేటాయించిన సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సీగూడ డివిజన్ నేతలు సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. హబ్సీగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్ట్రీట్ నెంబర్ 8 స్వాతి టిఫిన్స్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్‌నాయక్ మాట్లాడుతూ హబ్సీగూడ డివిజన్ కు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇంత భారీ ఎత్తున నిధులు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి కి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ఆర్ అండ్ బీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి, ముఖ్యంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, జిల్లా జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్, సీనియర్ నాయకులు లక్ష్మా రెడ్డి, మురళీ కృష్ణ ముదిరాజ్, గుండు రాజన్న, భూక్యా కిషన్ నాయక్, రాజు నాయక్, రమేష్ నాయక్, మాలు నాయక్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, సుమన్ నాయక్, లక్ష్మీ నారాయణ, శివ, రంజిత్, మధు, వేణు, సాయి, గణేష్, రాహుల్, రాహూల్ నాయక్, బి. శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ 44 నుంచి భీమారంకు డబల్ రోడ్డు..

**రూ.12 కోట్ల పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన..**

**రాయికల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం..**

**రవాణా సదుపాయాన్ని ప్రతి పల్లెకు అందిస్తా: ఎమ్మెల్యే**



ప్రతి పల్లెలోనూ రవాణా సదుపాయాలను మెరుగుపరిచి ఆ గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పరిధిలోని ఎన్ హెచ్ 44 నుంచి భీమారం గ్రామం వరకు రూ. 12 కోట్లతో నిర్మాణం జరుపుతున్న బీటీ రోడ్డు పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాయికల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ రహదారి



నిర్మాణం పూర్తయితే తమ గ్రామాలకు రవాణా సదుపాయం మెరుగవుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

**పల్లె సీమలను ఆదర్శంగా తీర్చి దిద్దుతా..**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

గ్రామీణ ప్రాంతాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ప్రతి గ్రామానికి మంచి రోడ్డు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన వెల్లడించారు, భీమారం గ్రామం శివారు వరకు ఈ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రజలకు ప్రయాణం సులభతరం అవడంతో పాటు ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయయపడ్డారు. ఈ కార్యక్రమంలో నేతలు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో సిఆర్ఎంపి ద్వారా 6.20ఖతీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరమేశ్వర్ రెడ్డి కి పాలాభిషేకం చేసిన అరుణ్ పటేల్ కాంగ్రెస్ నాయకులు

**ఉప్పల్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సహకరించిన ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి కి పాలతో అభిషేకం చేసి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అరుణ్ పటేల్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ మరింత ముందుకు దూసుకువెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు. వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలో జరగబోయే పనుల వివరాలు ఇవే:వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లి శివాజీ విగ్రహం నుండి వెంకట్ రెడ్డి నగర్ వరకు – ?1.50 కోట్లులి విశాల్ మార్ట్ నుండి పాలిటెక్నిక్ కాలేజ్ 2అం గేట్ వరకు – 90 లక్షలులి గాంధీ నగర్ రోడ్ నెం. 2 శ్రీనతాన్ని సత్య నగర్ కామాక్షి పురం వివేకార్ రాంరెడ్డి నగర్ మెయిన్ రోడ్ నుండి అంబర్‌పేట్ ూూ వరకు (గ్రాష్టుంవ ×) – ?1.20 కోట్లులిూాణ=వీ హాస్పిటల్ ఓల్డ్ రామంతపూర్ నుండి శ్రీనగర్ కాలనీ వరకు – ?2.60 కోట్లుమన ప్రాంత మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఈ నిధులు ఎంతో దోహదపడతాయి. త్వరలోనే ఈ పనులు ప్రారంభం కానున్నాయి!

**మొత్తం:: ? 6కోట్ల 20లక్షలు**



ఈ కార్యక్రమం లోబిల్లకంటి యాదయ్య, ఉపేందర్ రెడ్డి,శంకరయ్య, యూత్ కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రటరీ కిషోర్, బాలయ్య శ్రీనివాస్ చారి,గడ్డం నరసింహ కె స్వామి,గలుసుల స్వామి,కసీమ్ గౌడ్ మల్లయ్య కొమురయ్య అశోక్,సచిన్, వినిష్,రఘు, అలీ,నాగచారి, కృష్ణ సతీష్ నాగరాజు కనకయ్య వెంకన్న మట్ట అంజయ్య గంగారం నారాయణ సోమయ్య బిలకంటి యాదగిరి అశోక్, నవీన్ దేవయా మల్లేష్ లింగం పాల బాలయ్య రాజేష్ భాను, అలీ భాష నాని శివ శ్రీకాంత్ చిరు భాస్కర్,నాగమల్లయ్య,రాజేష్, నాని,సురేష్,మహిళా కాంగ్రెస్ నాయకులు లక్ష్మి మునగాల, సంధ్య, గోవింద ధనలక్ష్మి, పావని, విజయ, సునీత, ప్రవీణ, శోభ, ధనుష్ట్రీ, మాధవి, పల్లవి, మరియు కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

### - మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి
### - చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు సభ




**చేవెళ్ల ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలనతో చదివి లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి సూచించారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు నిర్వహించిన వీడ్కోలు సభను ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత అధ్యక్షతన, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ లక్ష్యాలను సాధించాలని, ముందస్తు ప్రణాళికతో పరీక్షలకు సిద్ధమవ్వాలని సూచించారు. అలాగే జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని ప్రోత్సహించారు. అధ్యాపకులు విద్యార్థులకు క్రమశిక్షణతో చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు, భావోద్వేగ ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. జూనియర్ విద్యార్థులు సీనియర్లకు శుభాకాంక్షలు తెలపగా, సీనియర్లు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, కృష్ణ నాయక్, పైండ్ల మధుసూదన్ రెడ్డి, మనీషా రెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి డా. ఎం.ఏ. మాలిక్, శ్రీమతి ఎ. కవిత తదితర అధ్యాపకులు హాజరయ్యారు.



# మల్లికార్జున్ నగర్ శివరేజ్ ఎస్ డబ్ల్యూ డి ట్రంక్ లైన్ పై కబ్జాలను వెంటనే తొలగించాలి

### - ప్రజలకు ఇబ్బంది కలగకుండా నూతన శివరాజ్ఎస్ డబ్ల్యూడి ట్రంక్ లైన్లు ఏర్పాటు చేయాలి

**ఉప్పల్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** మాజీ కార్పొరేటర్ బన్నాల గీతచిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శైలజ ను చిలుకానగర్ డివిజన్ లోని మల్లికార్జున్ నగర్ బొడ్రాయి ప్రాంతంలో ఉన్న ప్రజలతో కలిసి నూతన శివరేజ్ పైప్ లైన్ ఎస్ డబ్ల్యూ డి (ూఔణ ) స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ ఏర్పాటు చేయాలని వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ డిప్యూటీ కమిషనర్ శైలజ తో మాట్లాడుతూ మల్లికార్జున్ నగర్ చిల్కానగర్ గుట్ట పైనుండి బొడ్రాయి ప్రాంతం నుండి వచ్చే సివరేజ్ వర్షపునీరు పోవడానికి పాత పైప్ లైన్ ఉన్నదని దానిని కొంతమంది ప్రైవేట్ ప్రాపర్టీ ఓనర్స్ పైప్ లైన్ పైన కబ్జా చేసి నిర్మాణాలు చేశారని వాటిని వెంటనే తొలగించాలని అదేవిధంగా పురాతనమైన పైప్ లైన్ నీ కొత్త పైపులైన్ తో మార్చి కొత్త ట్రంక్ లైన్ ఏర్పాటు చేయాలని దానిని ఇరిగేషన్ నాళాలో కలిపే విధంగా చర్యలు చేపట్టాలని వారికి కొన్ని ఫోటోలు చూపిస్తూ వివరించడం జరిగింది. అదేవిధంగా పైప్ లైన్ల పైన నిర్మాణాలు చేయడం వల్ల సీవరేజ్ వాటర్ వర్షపు నీరు పోక ఇళ్ళ ముందు అంత మురికి నీరు నిండిపోవడం ప్రజలకు ఇళ్లలోంచి బయటకు రాకుండా తీవ్ర అంతరాయం కలిగి ప్రజా



ఆరోగ్య సమస్యలు ఏర్పడే విధంగా తయారయిందని వారికి వివరించడం జరిగింది. డిప్యూటీ కమిషనర్ శైలజ స్పందిస్తూ వెంటనే వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ తో కలిసి సైట్ ఇన్స్పెక్షన్ చేసి వీలైనంత తొందరలో నూతన పైపుల నిర్మించే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తామని పైప్ లైన్ పైన నిర్మాణాలను ఎట్టి పరిస్థితిలో సహించబోమని వాటిని వెంటనే తొలగిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో డీ ఈ వెన్నెల గౌడ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, జల్లి మోహన్ మౌలాలి, శ్యామ్,బంటి గౌడ్, బస్తి వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# తమిళనాడు కోర్టు సంచలన తీర్పు

### - తమిళనాడు లాకప్‌డెత్ కేసులో సంచలన తీర్పు... 9 మంది పోలీసులకు మరణశిక్ష
### - ఆరేళ్ల తర్వాత జయరాజ్--బెనిక్స్ కుటుంబానికి న్యాయం

**బోయిన్ పల్లి, ఏప్రిల్ 07.(ప్రజా జ్యోతి):** భారతదేశంలో బాధింపబడిన వారికి న్యాయస్థానం ద్వారానే న్యాయం జరుగుతుందనే నమ్మకం రోజురోజుకు సన్నగిల్లుతున్న నేపథ్యంలో తమిళనాడులోని మదురైలోని ఒకటో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. తండ్రీకొడుకు మరణించిన ఆరేళ్ల తర్వాత న్యాయం జరిగింది. పోలీస్ స్టేషన్‌లో లాకప్‌డెత్ కేసులో పోలీసులను దోషులుగా తేల్చి తొమ్మిది మంది పోలీసులకు మరణశిక్ష విధించారు న్యాయాధికారి. అసలేం జరిగింది. తమిళనాడు తూత్తుకుడి జిల్లా సత్తాంకుళంలో ఉండే జయరాజ్, అతని కుమారుడు బెనిక్స్ సొంతూరిలోనే మొబైల్ షాపు నడుపుతుండేవారు. అయితే కొవిడ్–19 లాక్డౌన్ నిబంధనలను ఉల్లంఘించి షాపు తెరిచారనే ఆరోపణలో 2020 జూన్ 19న సత్తాంకుళం పోలీసులు వారిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో తన తండ్రిని పోలీసులు కొడుతుండటంతో బెనిక్స్ అడ్డుకున్నాడు. దీంతో అతడిని కూడా అరెస్టు చేశారు. అనంతరం ఇద్దరినీ రాత్రంతా పోలీసులు చిత్రహింసలకు గురిచేశారు. మరుసటి రోజు ఉదయం ఒక పారిశుధ్య కార్మికుడితో రక్తాన్ని శుభ్రం చేయించి ఆధారాలను ధ్వంసం చేసే ప్రయత్నం చేశారు. ఆ తరువాత తండ్రీకొడుకులపై 5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు, వారిద్దరినీ కోర్టులో హాజరుపరిచి కోవిల్పట్టి సబ్జైలుకు తరలించారు. అయితే అంతకు ముందు పోలీసులు తీవ్రంగా కొట్టడంతో తండ్రీకొడుకులు జూన్ 23న కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే మరణించారు. పోలీసు కస్టడీలో ఈ మరణాలు సంభవించడంతో సత్తాంకుళం ప్రాంతంలో తీవ్ర ఆగ్రహావేశాలకు దారితీశాయి. వ్యాపార సంఘాలు స్వచ్ఛందంగా షాపులు మూసివేసి పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి. కేసును సీబీఐకి అప్పగించిన మద్రాస్ హైకోర్టు ఈ కేసుపై సుమోటోగా విచారణ చేపట్టిన మద్రాస్ హైకోర్టు దర్యాప్తు చేపట్టాలని సీబీఐని ఆదేశించింది. ఆనాటి సత్తాంకుళం ఇన్స్పెక్టర్ శ్రీధర్, సబ్–ఇన్స్పెక్టర్లు బాలకృష్ణన్, రఘు గణేశ్లతో సహా మొత్తం 10 మంది పోలీసులపై సీబీఐ కేసు నమోదు చేసింది. విచారణ సమయంలో ఒక పోలీసు అధికారి కొవిడ్ కారణంగా మృతిచెందారు. బాధితులు లాక్‌డౌన్ నిబంధనలను ఉల్లంఘించలేదని, వారిపై పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని సీబీఐ దర్యాప్తులో తేలింది. బాధితుల గాయాల నుంచి కారుతున్న రక్తాన్ని వారితోనే తుడిపించినట్లు విచారణలో వెల్లడైంది. 2020 సెప్టెంబరులో సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2022లో అదనపు ఛార్జిషీట్‌ను కోర్టుకు సమర్పించింది. సీబీఐ అధికారులు సమగ్ర విచారణ జరిపి 2500 పేజీల ఛార్జ్షీట్ దాఖలు చేశారు. మధురై జిల్లా మొదటి అదనపు సెషన్స్ కోర్టులో ఐదేళ్లకు పైగా ఈ కేసు విచారణ జరిగింది. వాటి ఆధారంగా దర్యాప్తు చేపట్టిన మధురై జిల్లా కోర్టు గతనెల 23న 9 మంది పోలీసులను దోషులుగా తేల్చింది.

**. మార్చి ముప్పై శిక్ష వివరాలు చెప్పనున్న న్యాయాధికారి**

శిక్ష వివరాలను మార్చి 30న వెల్లడిస్తామని హైకోర్టు తెలిపింది. అయితే మార్చి 30న విచారణ సందర్భంగా, దోషులకు విధించాల్సిన శిక్షపై నివేదికలు సమర్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను న్యాయమూర్తి ఆదేశించారు. కాగా, ఏప్రిల్ 2న సీబీఐ తన వాదనలు వినిపిస్తూ దోషులకు మరణశిక్ష విధించాలని కోరింది. జయరాజ్, బెనిక్స్ కుటుంబ సభ్యులు కూడా దోషులకు మరణశిక్ష లేదా డబుల్ లైఫ్ ఇంప్రిజన్మెంట్ వంటి కఠిన శిక్ష వేయాలని విన్నవించారు. దీంతో న్యాయమూర్తి ముత్తుకుమారన్ ఏప్రిల్ 6న నిందితులైన తొమ్మిది మంది పోలీసులను దోషులుగా నిర్ధరిస్తూ తీర్పునిచ్చారు. వాస్తవానికి మొత్తం 10 మంది పోలీసులపై హత్య కేసు నమోదు కాగా, వారిలో ఎస్ఐ పాల్దురై కొవిడ్–19తో మరణించారు. మిగిలిన 9 మందిపై మధురై కోర్టు తాజాగా మరణశిక్ష విధించింది.

**. సీబీఐ విచారణలో తప్పించుకోలేకపోయిన దోషులు**

జయరాజ్, అతని కుమారుడు బెనిక్స్ కేసులో సీబీఐ అధికారులు సమగ్రదర్యాప్తు నిర్వహించారు. ఐదున్నరేళ్ల పాటు నిర్వహించిన విచారణలో ఓ మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన వాంగ్మూలం కీలకంగా మారింది. తండ్రీకొడుకులపై రాత్రంతా దాడి జరిగిందని.. స్టేషన్‌లో బల్లలు, లాఠీలపై మరకలు ఉన్నాయని కానిస్టేబుల్ సాక్ష్యం ఇవ్వడంతో సీబీఐ అధికారులు ఆ దిశగా విచారణ చేశారు. నిందితులు విచారణ చేసే అధికారులపై ఒత్తిడి చేయలేకపోయారు. సెంట్రల్ బ్యూర్ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేయడంతో నిజానిజాలు వెలుగులోకి వచ్చాయి. ఆరేళ్ల తర్వాత తమ కుటుంబానికి న్యాయం జరిగిందని జయరాజ్, బెనిక్స్ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం చేయండని పోలీసులు వద్దకు ప్రజలు వెళ్తుంటారు. కానీ కరోనాను సాకుగా చూపించి. తండ్రీకొడుకు పాశవికంగా హత్య చేయడం కేవలం తమిళనాడు పోలీసులకు చెల్లిందని విశ్లేషకుల అభిప్రాయం. గతంలో తమిళనాడు లో జరిగిన సంఘటనల ఆధారంగా జైభీమ్ సినిమా నిర్మించారు. ఇప్పుడు రియల్‌గా మరోసారి జయరాజ్, బెనిక్స్ కేసు పోలీసులు గుణపాఠం కాగా.. న్యాయస్థానాలకు తీర్పు మరింత ఆధారం కానుంది. భవిష్యత్తులో పోలీసులు లాఠీఛార్జ్ చేయాలంటే భయపడే విధంగా మదురై కోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయం.



యం. కురుమూర్తి
జర్నలిస్ట్.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న రాఘవేంద్ర గౌడ్



**మేడ్చల్,ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి):** మేడ్చల్ డివిజన్ పరిధిలోని కట్టమైసమ్మ ఆలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి రాఘవేంద్ర గౌడ్ మంగళవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు రాఘవేందర్ గౌడ్ ను శాలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు . అమ్మవారి కృప కటాక్షాల చేత ప్రజలందరూ బాగుండాలని కోరుకున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు సకారిబోనియా వెంకటేశం, శ్రీను, నర్సింగ్ రావు, నడికొప్పు దర్శన్, రాములమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి విద్యార్థులు ఎదగాలి

**. తపస్య డిగ్రీ కళాశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 07.(ప్రజా జ్యోతి):**తపస్య డిగ్రీ కళాశాల 3వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. కళాశాల యాజమాన్యం ఆహ్వానం మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థి దశలో కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. యువత ఉద్యోగాలు చేసే స్థాయిలోనే కాకుండా ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రతి విద్యార్థి తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకుని కృషి చేస్తే మంచి భవిష్యత్తు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి యాజమాన్యం చేస్తున్న కృషిని అభినందించారు.

## ఆర్డీవోను కలిసిన కౌన్సిలర్ మీనాక్షి సత్యనారాయణ



**చేవెళ్ల ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డిని మంగళవారం 3వ వార్డు కౌన్సిలర్ కరికే మీనాక్షి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సౌకర్యాలపై వారు ఆర్డీవోతో చర్చించినట్లు తెలిపారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పత్తి సత్యనారాయణ, సామ విట్టల్ రెడ్డి, కరికే రామచందర్, సామ కృష్ణారెడ్డి, కరికే రవీందర్ పాల్గొన్నారు.

# ఉద్దెమర్రి లో రూ. 10 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా

**మండల తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ దోసకాయల లతా వెంకటేష్**

**కబ్జా నుండీ విడిపించి ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు 80 గజాల చొప్పున పంపిణీ చేయాలని వినతి**



**శామీర్ పేట్, ఏప్రిల్ 07,(ప్రజా జ్యోతి)**

మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ మహ్మద్ గులాం ఇద్రిస్ కు ఉద్దెమర్రి 8వ వార్డు కౌన్సిలర్ దోసకాయల లతా వెంకటేష్ ఫిర్యాదు చేశారు.

మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి లో సర్వే నెంబర్ 252 లో 6ఎకరాల 21గుంటల స్థలం ఉండేదనీ,ఉద్దెమర్రి నుండీ కీసర కు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గాన ఉండే ఇట్టి భూమిని కొందరు కబ్జా చేసుకొని,మరికొందరు నగరం నుండీ వచ్చి ఎలాంటి అనుమతులు లేకుండా ఫాంహౌస్ లు నిర్మించుకొని, ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని లేఖలో పేర్కొన్నారు. ఇట్టి భూమి విలువ సుమారు రూ. 10కోట్లు ఉంటుందని తెలిపారు. కబ్జా కు గురైన భూమినీ సర్వే చేపట్టి సరిహద్దులు ఏర్పాట్లు చేసి కబ్జా నుండీ భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు.

**ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు 80గజాలు పంపిణీ చేయాలి**

సర్వే నంబర్ 252 లో గల ప్రభుత్వ భూమినీ కబ్జా నుండీ విడిపించి ఇళ్ల స్థలాలు లేని, ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ లకు ఇందిరమ్మ ఇంటి స్థలాలు 80గజాల స్థలం చొప్పున కేటాయించి,ప్రభుత్వం నిరుపేదలకు అందజేస్తున్న ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు కేటాయించాలని లేఖలో కోరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లతా వెంకటేష్ మాట్లాడుతూ...ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా ఉండాలంటే తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి సర్వే చేయించాలని కోరారు. భూమి హద్దులను నిర్ణయించి, ఆక్రమణదారుల నుండి భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదులో డిమాండ్ చేశారు.

# బిజెపి పూర్తిస్థాయి మండల కమిటీ ఎన్నిక

**జనరల్ సెక్రటరీలుగా నాగరాజు, సందీప్ రెడ్డి**

**కమిటీని ప్రకటించిన మండల బిజెపి అధ్యక్షులు విజయ్**

**క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి**

**స్థానిక ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా పనిచేయాలి**



**యాచారం, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** భవిష్యత్తులో బిజెపి పార్టీని మరింత పటిష్టం చేసేందుకు క్షేత్రస్థాయిలో సమిష్టిగా పని చేయాలని మండల బిజెపి అధ్యక్షులు జరుప్ల విజయ్ నాయక్ చెప్పారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం విజయ్ నాయక్ ఆధ్వర్యంలో పూర్తి స్తాయి మండల బిజెపి కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నాగని కుమార్, పల్లపు నరేష్, కదారి జంగయ్య యాదవ్, బొడ్డు భాషయ్య, జనరల్ సెక్రటరీలుగా కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి, సెక్రటరీలుగా సాటు మల్లేష్, కానుగుల కృష్ణ, పార జలజ, నడికుడి నాగమణి, కోశాధికారిగా రమావత్ మౌనికతోపాటు ఇతర 19 మందితో కూడిన సభ్యులను ఎన్నుకొని పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటించారు. వారందరికీ విజయ్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయ్ మాట్లాడారు. ప్రకటించిన వారంతా అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటించాలని, గ్రామాలలో ప్రజలతో మమేకమవుతూనే కేంద్ర ప్రభుత్వ పథకాల ఆవశ్యకతను వివరిస్తూ అంకితభావంతో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కలిసికట్టుగా పనిచేయాలని చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీని పటిష్టం చేస్తూనే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని అత్యధిక ఎంపీటీసీ స్థానాలను, జడ్పిటిసి స్థానాన్ని కైవసం చేసుకునేలా సమిష్టిగా పనిచేయాలని చెప్పారు.

# శ్రీదేవి థియేటర్ రోడ్డును పరిశీలించిన పిఎసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి (ఎన్ హెచ్65) బీహెచ్ఈఎల్ కల్వర్టు నుండి నాల మీదుగా శ్రీదేవి థియేటర్ రోడ్డు వరకు నూతనంగా చేపట్టబోయే లింక్ రోడ్డు పనులను ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... జాతీయ రహదారి (ఎన్ హెచ్65) బీహెచ్ఈఎల్ కల్వర్టు నుండి నాల మీదుగా శ్రీదేవి థియేటర్ రోడ్డు వరకు నూతనంగా చేపట్టబోయే లింక్ రోడ్డు పనుల ద్వారా ప్రజలకు ట్రాఫిక్ తగ్గి సమయం,ఇంధనం ఆదా అవునని,లింక్ రోడ్డు ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన పనులు ప్రారంభం అయ్యేలా చూడలని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. జాతీయ రహదారి (ఎన్ హెచ్ 65) శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ. 45 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే 2.7 కే ఎం పొడవుతో 4 లెన్ రహదారి విస్తరణ 2 లెన్ సర్విస్ రహదారి విస్తరణ పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలని,పనులలో అలసత్వం ప్రదర్శించకుడదని, త్వరితగతిన రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలని,పక్క ప్రణాళికతో ముందుకు వెళ్లాలని,ఏవైనా సమస్యలు ఎదురైతే నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని,త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే ప్రజలకు అందుబాటులో కితీసుకువస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు,అదేవిదంగా మెరుగైన జీవన ప్రమాణాల కోసం,ట్రాఫిక్ రహిత సమాజం కోసం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గతంలో కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేయడం అంటే బహుశా



50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి,మాకు గౌరవంగా ఉందని చెప్పడానికి చాల సంతోషిస్తున్నాను అని అదేవిధంగా బ్రహ్మాండంగా ఫ్లై ఓవర్లు,అండర్ బ్రిడ్జిలు,కొత్త రోడ్లు వేయడం జరిగినది . ప్రత్యామ్నాయ రోడ్లు అడగడం జరిగినది అని వీటిని ప్రత్యేకంగా తీసుకోని నియోజకవర్గ అభివృద్ధికి,ప్రజల ట్రాఫిక్ సమస్యల ఇబ్బందులను గట్టెకించే విధంగా కృషి చేస్తామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ప్రాజెక్ట్స్ అధికారులు డిఈ శిరీష నాయకులు,కార్యకర్తలు కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్ నగర్‌లో హిందూ సమ్మేళనం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**-హిందూ సమాజ చైతన్యానికి సమ్మేళన సమితి పిలుపు**

**అల్వాల్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి )** హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేయడం లక్ష్యంగా గోపాల్ నగర్ పరిసర కాలనీల ప్రజలు కలసి "హిందూ సమ్మేళన సమితి"ని ఏర్పాటు చేసినట్లు స్థానికులు తెలిపారు. సమాజంలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు, ప్రజలలో ఐక్యతను బలోపేతం చేయడం ఈ సమితి ప్రధాన ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు గోపాల్ నగర్ మెయిన్ రోడ్డులోని రత్నమ్మ వెంచర్ లారీ అడ్డ వద్ద, మచ్చ బొల్లారం ప్రాంతంలో "హిందూ సమ్మేళనం" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను సమితి అధ్యక్షులు కేదారినాథ్, కార్యదర్శి వెంకట్ రెడ్డి , కోశాధికారులు సురేందర్ రెడ్డి , రాజేందర్ రావు, ఉపాధ్యక్షులు ఆంజనేయ శాస్త్రి , ఆగమ రెడ్డి , సుధాకర్ రెడ్డి , నాగరాజు , మహిళా కార్యదర్శులు మరియు ఇతర సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో దైవభక్తితో పాటు దేశభక్తి భావాన్ని పెంపొందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాంటి



విలువలను ప్రజల్లో నాటేందుకు ఈ హిందూ సమ్మేళనం ఒక వేదికగా నిలుస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే గోపాల్ నగర్ మరియు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న హిందూ బంధువులందరూ ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని, సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సమితి సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# కోళ్ల పందెం స్థావరంపై పోలీసుల మెరుపు దాడి



**తలకొండపల్లి ఏప్రిల్07 (ప్రజాజ్యోతి):** కోళ్ల పందెం స్థావరంపై పోలిసులు మెరుపు దాడి చేసి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు తలకొండపల్లి ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని అంతారం గ్రామ శివారులో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కోళ్ల పందేలు నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలియడంతో ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి సూచనల మేరకు ఎస్ఐ కే. శేఖర్ తో పాటు పోలీసు సిబ్బంది దాడులు చేసి ఇద్దరినీ అదుపులోకి తీసుకోగా,మరో కొంతమంది పరారైనట్లు వివరించారు. పట్టుపడ్డ వారి నుంచి నాలుగు పందెం కోళ్లను,05 బైక్‌లను,రెండు మొబైల్ ఫోన్లు,వెయ్యి రూపాయలు నగదును మరియు కోళ్ల కాళ్లకు కట్టే 20 కత్తులను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. నిందితులను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించినట్లు పేర్కొన్నారు. కోళ్ల పందేలు, పేకాటతో మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా కుదేలై,అప్పుల బారిన పడుతున్నాయని అన్నారు. పారిపోయిన వారిని గుర్తించి వారిపై కూడా కేసు నమోదు చేస్తామని ఇన్స్పెక్టర్ తెలిపారు..

# జంగారెడ్డిపల్లిలో విజయవంతమైన ఉచిత ఆరోగ్య శిభిరం

**తలకొండపల్లి ఏప్రిల్07 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ పసుల మల్లేష్ ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిబిరం మంగళవారం నిర్వహించడం జరిగింది. కామినేని ఆసుపత్రి డాక్టర్లు రిత్విక,సందీప్ ఐ స్పెషలిస్ట్,లింగస్వామితో పాటు పదిమంది డాక్టర్లు పాల్గొన్నారు. ఈ ఉచిత వైద్య శిభిరంలో ప్రజలు వివిధ రకాల వ్యాదులకు సంబంధించి చికిత్స అందించి,బిపి,షుగర్ వంటి టెస్టుల నిర్వహించారు. గ్రామంలోని 120 మందికి బీపీ,షుగర్ పరీక్షలు నిర్వహించడంతో పాటు పదిమందికి కంటి ఆపరేషన్ చేపిస్తామని కామినేని హాస్పిటల్ వారు హామీ ఇచ్చినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. అవసరమైన వారికి గ్రామంలో మందులను తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి తనయుడు ఉప్పల అఖిల్ ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంజుల,సెక్రటరీ అనిత,వార్డు సభ్యులు శేఖర్ గౌడ్,మనోహర్, పావని,రజిత,లక్ష్మమ్మ గ్రామ యువకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# వేంకటేశ్వర స్వామి ఆలయానికి బీరువాల విరాళం



**చేవెళ్ల ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల పట్టణంలోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయానికి వెంకటేశ్వర ఫర్నిచర్ యజమాని మోహన్ రెండు బీరువాలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, పూజారి రాఘవేంద్ర చారి, వైభవ్ మోహన్‌కు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి అభినందించారు. ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు కృష్ణ, విఘ్నేశ్వర్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లోని పిజెటిఎయులో ఏసీబీ తనిఖీలు

**-లక్ష రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీక**

**ి పట్టుబడ్డ పిజెటిఎయు డీన్ డాక్టర్ గోవర్ధన్**

**-విత్తన కంపెనీ లైసెన్స్ కొరకు 1.25 లక్షలు డిమాండ్ చేసిన డీన్ డాక్టర్ గోవర్ధన్**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)** విత్తన కంపెనీ లైసెన్స్ ఇప్పిస్తానంటూ లక్ష రూపాయలు డిమాండ్ చేసి ఏసీబీ అధికారులకు రిటైర్మెంట్గా పట్టుబడ్డ ఘటన రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ డీన్ గా పనిచేస్తున్న డాక్టర్ గోవర్ధన్ పట్టుబడ్డారు. హైదరాబాద్ ఏసిబి డిఎస్పి గంగసాని శ్రీధర్ తెలిపిన వివరాలు ప్రకారం ఒక ఫిర్యాదుదారుడు వచ్చి సీడ్స్ కంపెనీ పెట్టుకుంటానంటూ గత సంవత్సరం మార్చిలో దరఖాస్తు చేసుకున్నాడు, అయినా లైసెన్స్ రావడంలో జాప్యం చోటుచేసుకుంది త్వరగా తీసుకునేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డీన్ గా పనిచేస్తున్న డాక్టర్ గోవర్ధన్ సంప్రదించగా 1 లక్ష 25 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు, 25 వేల రూపాయలు లంచాన్ని యూపీఐ ద్వారా డీన్ తన అసిస్టెంట్ కు ట్రాన్ఫర్ చేయించాడు. దీనితో గత మార్చిలో ఫిర్యాదుదారునికి విత్తన సంస్థ లైసెన్స్ మంజూరు అయింది అయితే అప్పటినుండి ఇంకా లక్ష రూపాయలు కూడా ఇవ్వాలని తరచూ ఫిర్యాదుదారునికి డీన్ డాక్టర్ గోవర్ధన్ ఫోన్లు చేస్తూనే ఉన్నాడు అయితే లక్ష రూపాయలు ఇవ్వలేనని ఏసీబీ ఆఫీసులో సంప్రదించగా కేసు నమోదు చేసి మంగళవారం లక్ష రూపాయలు ఇచ్చి ఫిర్యాదు దారంతో పంపించడంతో రిటైన్డ్ గా డీన్ గోవర్ధన్ లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం



డిమాండ్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ అయినా1064 లేదా 9440446106 ఏసీబీ వాట్సాప్ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

# ప్రగతి ప్రణాళికలో భాగంగా మెగా హెల్త్ క్యాంపు



**తలకొండపల్లి ఏప్రిల్07 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం తలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లచే గ్రామ పంచాయతీ వద్ద మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో రోగులకు బీపీ,షుగర్ టెస్టులు నిర్వహించి మందులు పంపిణీ చేసారు.. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మరియు సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్,వార్డు సభ్యులు మరియు తలకొండపల్లి పిహెచ్‌సీ డాక్టర్ స్నేహ,సిహెచ్ఓ చిట్టిబాబు,యాదమ్మ, రాంచంద్రయ్య,సూపర్వైజర్ సునీత,ఏఎన్ఎమ్ కల్పన,ఆశాలు తదితరులు పాల్గొన్నారు..

# ముక్తిధామం అభివృద్ధి పనులపై మైనంపల్లి హన్మంతరావు సమీక్ష

**1.90 కోట్ల పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు**

**అల్వాల్, ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి )** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం లోని మల్కాజ్గిరి ఇన్‌చార్జ్, ప్రజాదరణ పొందిన నాయకుడు మైనంపల్లి హన్మంతరావు మరియు మాజీ కార్పొరేటర్ రాజేందర్ నాథ్ తుర్కపల్లి డివిజన్ 190లోని ముక్తిధామం హిందూ శ్మశానవాటికను సందర్శించి అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన ?1.90 కోట్ల విలువైన అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ పరిశీలనలో పైప్‌లైన్ పనులు, నీటి సరఫరా ఏర్పాట్లు, దహన వేదికలు, ధ్యాన మందిరం, అస్తికల గది, సమాధి ప్రాంగణం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం, బోర్ సౌకర్యాలు తదితర ముఖ్యమైన మౌలిక వసతుల పనులను పరిశీలించారు. పనుల ప్రస్తుత స్థితిగతులపై అధికారులతో సవివరంగా చర్చించిన మైనంపల్లి హన్మంతరావు గారు, పెండింగ్‌లో ఉన్న బాత్‌రూమ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు అన్ని పనులు పూర్తిచేయాలని స్పష్టంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ డీసీ భోగేశ్వరులు, డీఈ ప్రశాంతి, ఏఈ రవళి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు మరియు శ్మశానవాటిక కమిటీ సభ్యులు జి. ఆనంద్ రెడ్డి, రామచందర్ రెడ్డి, లడ్డూ రెడ్డి, శంకర్ యాదవ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ఆనంద్, రమేష్, సందీప్, దేవ్స్, కొండల్ రెడ్డి, బబ్బులు, వెంకటేష్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రోడ్లు కబ్జా చేస్తే చర్యలు తప్పవు

**-మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్ హెచ్చరిక**

**- పోలీస్ బందోబస్తుతో యెన్కెపల్లిలో మసీద్ గోడల తొలగింపు**



**మొయినాబాద్: ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న 215 సర్వే నెంబర్ ప్రాంతంలో రహదారిపై నిర్మించిన మసీదు గోడను మంగళవారం మున్సిపల్ అధికారులు తొలగించారు. రహదారిని ఆక్రమించి నిర్మాణం చేయడం వల్ల ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గుర్తించిన అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ జాకీర్ అహ్మద్ ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో గోడను కూల్చివేయడం జరిగింది. ఈ కార్యక్రమం సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలు కూడా అధికారుల చర్యలకు సహకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... రోడ్లు మరియు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉంటే వాటిపై నిరంతరం చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించడం కోసం ఈ చర్యలు తీసుకుంటున్నామని అధికారులు స్పష్టం చేశారు.

## క్రమ గ్యాస్ రిఫిల్లింగ్ షాప్ యజమాని పై కేసు నమోదు



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** వనస్థలిపురం లోని సుష్మా థియేటర్ సమీపంలో సుష్మా జంక్షన్ నుండి రైతు బజార్ వెళ్ళే రోడ్డులో గల మహదేవ్ హోమ్ అప్లియేన్సెస్ షాపు నందు అక్రమంగా గ్యాస్ ను రీఫిల్లింగ్ చేస్తుండగా వనస్థలిపురం పోలీస్ అట్టి షాపునందు రైడ్ చేసి 03 డోమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు, 20 చిన్న సిలిండర్లు మరియు గ్యాస్ రీఫిల్లింగ్ కోసం ఉపయోగించే గ్యాస్ ఫిల్లింగ్ రాడ్ ను స్వాధీన పర్చుకొని అట్టి షాపు యజమాని అయిన సురేంద్ర మరియు షాపులో పనిచేస్తున్న అభిషేక్ పైన కేసు నమోదు చేయడం జరిగింది.

# తండ్రి కొడుకులు మృతి





**కేశంపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి సద్దుల ఉష భర్త యాదయ్య గ్రామం హాజిపల్లి బ్రతుకుతెరువుకోసమై కేశంపేట మండల పరిధిలోని సంతాపూర్ గ్రామంలో రఫిక్ వ్యవసాయ పొలంలో కూలి చేస్తుండేవారు ఉష కుమారుడు అన్నయ్య వయసు 11 సంవత్సరాలు 4 తారీకు సాయంత్రం నుండి కనిపించుట లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు కుమారుని ఆచూకీ తెలిసి రాకపోవడంతో తండ్రి యాదయ్య మనస్థాపానికి గురై 6 తారీకు మధ్యాహ్నం 1.30 ప్రాంతంలో వ్యవసాయ పొలంలోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని సిఐ నరహరి తెలిపారు యాదయ్యను బావిలో పడి ఉండవచ్చని అనుమానంతో బావిలో అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసుల సహాయంతో గాలింపులు నిర్వహించగా తండ్రి యాదయ్య మృతదేహం తో పాటు కుమారుని మృతదేహం లభించడం బాధాకరమైన విషయమని సిఐ అన్నారు ప్రజలు తమ పిల్లల్ని. ఇలాంటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్త తీసుకోవాలని ఆయన కోరారు ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం- పిఏసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):**గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల ,నల్లగండ్ల హుడా కాలనీ,నవోదయ కాలనీ, సైబర్ కమ్యూన్ కాలనీలలో రూ. 9 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయం తో జరుగుతున్న అంతర్గత డ్రైనేజి పైప్ లైన్,కాలనీల ఔట్ లెట్, (ఎస్ టి పి కి కలిపే ఇన్ లెట్) పైప్ లైన్ నిర్మాణం పనుల స్థితగతుల వివేకానంద నగర్ లోని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో జలమండలి ప్రాజెక్ట్స్ విభాగం జలమడలి విభాగం అధికారులతో సమీక్షా సమావేశం జరిపిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...నల్లగండ్ల,నల్లగండ్ల హుడా కాలనీ,నవోదయ కాలనీ,సైబర్ కమ్యూన్ కాలనీలలో రూ. 9 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయం తో చేపడుతున్న అంతర్గత డ్రైనేజి పైప్ లైన్ ఔట్ లెట్ (ఎస్ టి పి కి కలిపే ఇన్ లెట్)నిర్మాణం పనులను రాబోయే వర్షాకాలం లోపు పూర్తిచేయాలని,పనులలో వేగం పెంచాలని, నవోదయ కాలనీ నుండి నలగండ్ల హుడా కాలనీ నుండి ఎస్ టి పి కి అనుసంధానం చేసే అంతర్గత యుజిడి పైప్ లైన్ నిర్మాణము పనులను నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని నల్లగండ్ల ,నల్లగండ్ల హుడా కాలనీ,నవోదయ కాలనీ,సైబర్ కమ్యూన్ కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని,ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరినది అని,కాలనీ డ్రైనేజి ఔట్ లెట్ సమస్య కు శాశ్వత పరిష్కారం లభించింది అని అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి



మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. నేటి తో కాలనీల డ్రైనేజి ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా మంగళవారం ముందడుగు వేయడం జరిగినది. పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్ట్స్ విభాగం అధికారులు సిజిఎం పద్మజ, డిజిఎం భార్గవి, జలమడలి అధికారులు జిఎం కృష్ణ, డీజీఎం శ్రీహరి మేనేజర్లు అరుణ్,లోకేష్, ఈశ్వర్,నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మద్దతుగా నిలిస్తే అరెస్టు చేస్తారా

**-పోలీసుల తీరుపై ఆగ్రహించిన బీఆర్ఎస్ నాయకులు**

**తాండూరు ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా** పరిగి నియోజకవర్గంలోని కళాపూర్, రాపోల్ గ్రామాల్లోని రైతులకు మద్దతుగా నిలిచి సానుభూతి తెలపడం కోసం వెళితే అరెస్టు చేస్తారా అంటూ తాండూరు మండలం బిఆర్ఎస్ నాయకులు పటేల్ ఉమా శంకర్, శకుంతల పోలీసుల తీరుపై మండిపడుతున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల వద్ద నుండి సాగు చేసే భూములను దౌర్జన్యంగా లాక్కొని ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం కోసం చేస్తున్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ అక్కడి రైతులకు మద్దతుగా నిలవాలని మాజీ మంత్రి టి హరీష్ రావు పిలుపునిచ్చారని చెప్పారు.



ఇదే విషయమై రైతులకు మద్దతుగా నిలవడం కోసం ప్రయత్నించే బిఆర్ఎస్ నాయకులను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం మనీ ప్రశ్నించారు. ఎలాంటి చర్యలకు పాల్పడిన భయపడేది లేదని హెచ్చరించారు.

# వ్యర్థాల సేకరణ టెండర్ దక్కించుకున్న వ్యాపారి

**-ఏడాదికి రూ 20 లక్షల అదనపు ఆదాయం**



**తాండూరు ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పురపాలక సంఘం పరిధిలో కొనసాగుతున్న చికెన్, మటన్, ఫిష్ దుకాణాల ద్వారా విలువడే వ్యర్థాల సేకరణ,రవాణా,స్లాటర్ హౌస్ లకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఇట్టి వేలం పాట మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వ్యర్థల వేలం పాటలో తాండూర్ కు చెందిన ఎండి హమీద్ అత్యధికంగా రూ. 20 లక్షలకు పాట పాడి టెండర్ దక్కించుకున్నారు. ఈ వేలంపాటలో ఎజాజ్, అబ్దుల్ రహీం లలో అబ్దుల్ రహీం రూ 17 లక్షల 7 వేలకు పాట పాడగా, ఎండీ. హమీద్ రూ. 20లక్షలకు పాట పాడి దక్కించుకున్నట్లు మున్సిపల్ కార్యాలయ అధికారులు చెప్పారు. అలాగే స్లాటర్ హౌస్ బహిరంగ వేలంలో ఎండీ. మజీద్, ఖురేషులు పాల్గొనగా ఇందులో ఎండి మజీద్ అత్యధికంగా రూ. 64 వేలు పాట పాడి వేలాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మార్చి 31 రెడ్మి27 వరకు కొనసాగుతుందని చెప్పారు. టెండర్ తగ్గించుకున్న వ్యక్తులు ఏడు పని దినాలలో పూర్తి మొత్తం చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ , వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమిషనర్ మధుసూదన్ రెడ్డి,మేనేజర్ నరేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ జి రాములు, పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొరంగపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నిత్యమాల కార్యక్రమం -- ప్రజల ఐక్యతకు నిదర్శనం

**- 7వ రోజు పూల మాల సమర్పించిన వార్డు మెంబర్ తలారి రాజేష్**

**మోమిన్ పేట్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** మొరంగపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి కొనసాగుతున్న నిత్యమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా 8వ వార్డు సభ్యులు మరియు బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తలారి రాజేష్ 7 వ రోజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని, సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి ఆయన చూపిన మార్గం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ బిచ్చయ్య, కాంగ్రెస్ నాయకుడు వెంకయ్య,అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నర్సింలు, ఉపాధ్యక్షుడు, సంఘ సభ్యులు, గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో ఐక్యత, సామాజిక చైతన్యం స్పష్టంగా కనిపించిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రత్యేకత:నిత్యమాల కార్యక్రమం ద్వారా అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా చాటుతూ, యువతలో చైతన్యం పెంచుతున్న ఈ కార్యక్రమం గ్రామానికి ఆదర్శంగా నిలుస్తోంది.

